సూర్య
తెలుగు దినపత్రిక
శుక్రవారం
17 నవంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# దొంగ ఓట్ల భరతం పడతాం...

నెల్లూరు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి దొంగ ఓట్లు- అధికంగా సృష్టించి, ఓటర్ల జాబితాని తారుమారు చేసి రాబోయే ఎన్నికల్లో దొంగ ఓట్లతో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నాడని మాజీ మంత్రి, టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ ఆరోపించారు. గురువారం జనసేన జిల్లా కార్యాలయంలో జనసేన, టీడీపీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుంచి దొంగ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. 2019లో ఒక్క నెల్లూరు సిటీ-లోనే సుమారు 15వేల దొంగ ఓట్లను వైసీపీ వాళ్లు నమోదు చేశారని ఆరోపించారు. అందుకోసమే.. టీ-డీపీ, జనసేన పార్టీలు కలిసి...డోర్ టూ డోర్ తిరిగి...ఓటర్ వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలపైన చెత్త పన్ను వేసిన ఏ-కై-క సీఎం జగన్మోహన్‌రెడ్డేనని ఎద్దేవా చేశారు. పేరుకే చెత్త పన్ను అని...కానీ ఊరంతా చెత్తమయమైపోయిందన్నారు. నగంలో ఏ ఇంటికెళ్లినా... ప్రజల బాధల వింటు-ంటే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

- ఇంటింటికీ తిరుగుతాం
- టీడీపీ, జనసేన కలయికనే ప్రజలు కోరుకుంటు-న్నారు
- మాజీ మంత్రి పొంగూరు నారాయణ..
- రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది
- జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి
- జనసేన జిల్లా కార్యాలయంలో జనసేన, టీడీపీ ఆత్మీయ సమావేశం



కరెంటు- చార్జీలు భారీగా పెంచేసి...నిరుపేదలపై భారాలు మోపడం దారుణమన్నారు. ప్రజలందరూ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని, గతంలో చేసిన పొరపాటు-ని ఈ సారి చేయమని, టీ-డీపీ, జనసేనలని గెలపించుకుని తీరుతామని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు.

**రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది**
**- జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి**

ఈ సందర్భంగా జనసేన నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, జగన్ మోహన్ రెడ్డి కేవలం కక్ష సాధింపు రాజకీయాలు తప్పితే అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంతో ఇప్పటికే ప్రజలు విసుగుచెందారని, మార్పు కోరుకుంటు-న్నారని తెలిపారు. జనసేన, టీ-డీపీ కలయికని ప్రజలందరూ స్వాగతిస్తు న్నారని చెప్పారు. 2024లో..టీ-డీపీ, జనసేన భారీ విజయం సాధించి...ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు-

మిగతా 2లో

# కార్తీక మాస లక్ష దీపోత్సవానికి భూమి పూజ

**- జొన్నవాడ కార్తీక మాస ఉత్సవాలకు ఆహ్వానం**
**- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





**నెల్లూరు ,మేజర్ న్యూస్** వచ్చేనెల ఒకటవ తేదీ నుండి మూడు రోజులు పాటు నిర్వహించే కార్తీక మాస లక్ష దీపోత్సవానికి టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి బోర్డు చైర్ పర్సన్ ప్రశాంతి రెడ్డి గురువారం స్థానిక విఆర్సి మైదానంలో ఆర్భాటంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గత ఎనిమిదేళ్లుగా వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటా కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. లక్ష దీపోత్సవం లో ప్రజలంతా పాల్గొని తరించాలని ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, వేద పండితులు పాల్గొన్నారు.

**- జొన్నవాడ కార్తీక మాస ఉత్సవాలకు ఆహ్వానం**

బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి దేవ స్థానంలో జరిగే కార్తీక మాస ఉత్సవాలకు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి బోర్డు చైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను వేద పండితులు అందజేశారు.

# లక్ష్యాల సాధనలో దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్**




**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ గా సమావేశమై జిల్లాల్లో అమలు జరుగుచున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధన, మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం మరియు విద్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం అమలు, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో చేపడుతున్న పనుల పురోగతి, గ్లోబల్ ఇన్వెస్ట్ సమ్మిట్ -2023లో ఒప్పందం చేసుకున్న ప్రాజెక్ట్స్, ఎం.ఎస్.ఎం.ఈ పార్క్స్, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఐటి సెక్టార్ కు సంబంధించిన ప్రాజెక్ట్స్ కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పై, జగనన్నకు చెబుదాం తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి

మిగతా 2లో

# 2024 గెలుపు దిశగా

# టిడిపి జనసేన తొలి ఆత్మీయ సమావేశం



వెంకటగిరి మేజర్ న్యూస్ ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో రానున్న 2024 ఎన్నికల్లో జనసేన టిడిపి పొత్తు కుదరడంతో గెలుపే లక్ష్యంగా జనసేన కార్యకర్తలు టిడిపి కార్యకర్తలు సమన్వయంతో తొలి ఆత్మీయ సమావేశం ఏర్పాటు జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఈ రాష్ట్రం భవిష్యత్తు కోసం టిడిపి జనసేన కలయికతో ఎంతో శుభ పరిణామం రాష్ట్రంలో గడప గడపకు వైసిపి పాలన అవినీతి అక్రమాలు ఎండగడుతూ బాబు భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేసి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము.రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీ కలిసి పోటీ చేసి 175 స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం రాబోయేది మా ప్రభుత్వంమే అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జనసేన సమన్వయకర్త గూడూరు వెంకటేశ్వర్లు మరియు తెలుగుదేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు మరియు రెండు పార్టీల నాయకులు పాల్గున్నారు.

## గ్రంథాలయ పితామహుల సేవలపై సమగ్ర అవగాహన



వింజమూరు మేజర్ న్యూస్వింజమూరులోని గ్రంథాలయము నందు ఈ 56 వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ నెల 14 వ తేదీ నుండి వారోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమైన విషయం పాఠకులకు విదితమే.వారోత్సవాల నేపథ్యంలో గ్రంథాలయము సుందరంగా అలంకరించారు.విజ్ఞాన సముపార్జనకు దోహదం చేసే వివిధ రకముల మ్యాగజైన్లు,డైలీ మరియు వార,మాస,వార్షిక పత్రికలను పాఠకులకు అందుబాటులో ఉంచినట్లు గ్రంథాలయం శాఖ అధికారి జ్యోతి కొండయ్య తెలియజేశారు.ప్రతినిత్యం కూడా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా 16 వ తేదీ గురువారం నాడు గ్రంథాలయం ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్,పాతూరి నాగభూషణం,అద్దంకి వెంకట రమణయ్య,గాడిచర్ల హరి సర్వోత్తమరావు తదితర మహానుభావుల చిత్ర పటాలను ఆవిష్కరణ చేయడంతో పాటు వారు అందించిన సేవలు గురించి విద్యార్థులు,పాఠకులకు సమగ్రంగా వివరించారు.గ్రంథాలయాల ద్వారా మేధస్సు పరంగా ఒనగూరే ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.అంతేగాక 17 న శుక్రవారం నాడు కవి సమ్మేళనాలు,సెమినార్లు, రచయితల సందేశాలు,18 న శనివారం నాడు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు చిత్ర లేఖనం,వ్యాసరచన,వకృత్వ,క్విజ్ మరియు క్రీడల పోటీలు,19 న ఆదివారం నాడు మహిళా దినోత్సవం,దిశా చట్టంపై అవగాహన కల్పించడం,మహిళా సాధికారితపై చర్చ,20 న సోమవారం నాడు డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన,సామూహిక స్వీయ పఠనము(వి లవ్ రీడింగ్)లతో పాటు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను పండుగ వాతావరణంలో జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లును ఇప్పటికే సిద్ధం చేసినట్లు గ్రంథాలయం అధికారి జ్యోతి కొండయ్య తెలియజేశారు.

## సుపరిపాలన జగనన్నకే సాధ్యం : ఎంపీపీ తూమాటి



చేజర్ల, మేజర్ న్యూస్:రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమైన చేజర్ల మండల పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు.

గురువారం మండలంలోని ఆదూరుపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సంక్షేమ పథకాల లబ్ది పోస్టర్ ను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి ప్రతి సంక్షేమ పథకాన్ని అందచేశారని, ప్రతి పేదవాడి గడప వద్దకే సంక్షేమాన్ని దరిచేర్చారన్నారు. జగనన్న ఒక మాట చెప్పాడంటే తప్పక చేస్తాడంతూ ప్రజలంతా విశ్వసిస్తున్నారని, ఆయన బాటలోనే నడుస్తూ ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డిని గెలిపించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెసీయస్ కన్వీనర్ పూనూరు గంగాధర్ రెడ్డి,జెడ్ పి టి సి పీర్ల పార్ధసారధి,ఇ ఓ పి ఆర్ డి రామయ్య,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి హుండీ లెక్కింపు.



నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి హుండి లెక్కింపు కార్యక్రమం జరిగింది.శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఈ రోజు హుండీ లెక్కింపు లో భక్తుల కోరిన కోరికలు నెరవేర్చే శక్తి కల్గిన శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి మీద ఉన్న ప్రగాఢ విశ్వాసం తో నమ్మకం తో భక్తులు కానుకల రూపంలో వచ్చిన హుండీ కానుకలను లెక్కించడం జరిగింది.ఈ రోజు వచ్చిన హుండీ ఆదాయం 97 రోజుల కి గాను హుండీ ఆదాయం రూ .721973 /- అక్షరములా ( ఏడు లక్షల ఇరవై ఒకటి వేల తొమ్మిది వందల డెభై మూడు రూపాయలు) వచ్చింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మెన్ రావు.శ్రీనివాసరావు,దేవాస్థానం కార్య నిర్వణాధికారి బొగ్గల.మల్లికార్జున్ రెడ్డి,ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుధీర్,ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాచూరు రమేష్ యాదవ్,కంచర్ల పెంచలమ్మ,పల్లాల రాములమ్మ,కట్టా చిన్నా,దైవాజ్ఞ స్వామి,జయ స్వామి, ఆలయ సిబ్బంది, బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల భరతం పడతాం...




చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టీ-డీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 2024లో వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. టీ-డీపీ, జనసే న కార్యకర్తల మీద వైసీపీ అక్రమంగా కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. మీ అందరికీ నేను అండగా ఉంటానని కోటంరెడ్డి భరోసా ఇచ్చారు.

టీ-డీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ చేతగాని పరిపాలనతో రాష్ట్రాన్ని అధోగతి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆరోపించారు. ఆయన సమయమంతా టీ-డీపీ, జనసేన నాయకుల్ని ఎలా ఇబ్బంది పెట్టాలి...ఎలా కేసులు పెట్టాలన్న దానిపై కేటాయించడం సిగ్గుచేటన్నారు. ప్రజా అభివృద్ధిపైన, ప్రజా సంక్షేమంపైన సీఎం దృష్టి పెట్టిన దాఖలాలు లేవని విమర్శించారు.

ఈ సమావేశంలో జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి , జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర కార్యదర్శి ఈగి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ , తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధనలో దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పాల్గొని మాట్లాడుతూ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్నట్లు తెలుపుతూ సాధించిన లక్ష్యాలను సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 10-19 వయస్సు గల పిల్లలకు, 15-49 వయస్సు గల గర్భిణులకు ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించి, రక్తహీనత వున్న వారికి ఐరన్ మాత్రలు, అదనపు పౌష్టిక ఆహారం తప్పనిసరి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్, ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఎక్కువగా ఎస్.సి., ఎస్.టి కమ్యూనిటి ప్రాంతాల్లో నివసించు 10-19 వయస్సు గల పిల్లలు, 15-49 వయస్సు గల గర్భవతులపై ప్రత్యేక దృష్టి సారించి వారందరికీ వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. అలాగే బరువు తక్కువ, ఎత్తు తక్కువ వున్న 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారికి అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందేలా ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్, సి.ఎస్. కు వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ డా. పెంచలయ్య, డిసిహెచ్ ఎస్ రమేష్ నాథ్, డీఈఓ గంగా భవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఐసిడిఎస్ పిడి హేనా సుజన, పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాదలూరు లో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు సీఎం గా కావాలి





**తడ మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంను మండల కన్వీనర్ కెలివి ఆర్ముగం గారు మరియు కాదలూరు సర్పంచ్ మస్తానమ్మ అధ్వర్యంలో తడ మండంలోని కాదలూరు సచివాలయంలో గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలు గా ఏ ఎం సీ చైర్మన్ మారంరెడ్డి కృష్ణారెడ్డి , డీ ఏ ఏ బీ మెంబెర్ మునిష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఆర్ముగం మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ద్వారా నేరుగా వాళ్ల ఖాతాల్లో డబ్బులు జమవుతుంది అని నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల మరియు ప్రభుత్వ వైద్యశాలల రూపురేఖలు మారాయని కావున మరల అభివృద్ధి సంక్షేమాలు ప్రజలకు చేరువ కావాలంటే రాబోయే 2024 ఎన్నికల్లో సూళ్లూరుపేట శాసన సభ్యులు గా కిలివేటి సంజీవయ్య ను అత్యధిక మెజార్టీగా గెలిపించి మనకు మంచి చేసే ప్రభుత్వం జగనన్న మళ్ళీ గెలిపించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జే సీ ఎస్ కన్వీనర్ సుందర్ రెడ్డి ,ఎంపిటిసి జయంతి వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,మురుగన్ రెడ్డి ,శివకుమార్ ,మరియు రమేష్ ,దేసింగ్ మరియు వైఎస్సార్సీపీ కార్యకర్తలు, వాలంటీర్స్,సచివాలయం కన్వీనర్ లు,గృహ సారథులు మరియు సూళ్లూరుపేట సోషల్ మీడియా కన్వీనర్ గోకుల్ మావళ్ళపాటి పాల్గొన్నారు

# రూ 80. లక్షలతో ఆనందవల్లి ఆగర్తేశ్వర ఆలయ నిర్మాణం.





**కట్టా సుధాకర్ రెడ్డి దంపతుల ప్రోత్సాహంతో మంత్రివర్యులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో నిర్మాణ పనులు వేగవంతం.**

**నాపై నమ్మకంతో నన్ను చైర్మన్ గా నియమించిన పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు.**

**వారికి నేనెప్పుడూ రుణపడి ఉంటా చైర్మన్ నల్లు కస్తూరయ్య.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజన్ న్యూస్.** నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో శిథిలావస్థకి చేరుకున్న ఆనంద వల్లి ఆగర్తేశ్వర స్వామి ఆలయమును అధునాతన హంగులతో ఆలయ నిర్మాణ పనులు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నల్లు. కస్తూరయ్య తెలియజేశారు. గురువారం దేవదాయ శాఖకు సంబంధించిన ఈవో వి ఆనంద్ తో కలిసి గ్రామములో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం శిథిల సిద్ధికి చేరుకోవడంతో స్థానిక వైసిపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి కట్టా. సుధాకర్ రెడ్డి. నాయుడుపేట జడ్పిటిసి కట్టా. జ్యోతి రెడ్డి. దంపతుల ప్రత్యేక చొరవతో మంత్రివర్యులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి దేవదాయ శాఖ నుండి 80 లక్షల రూపాయలు మంజూరు చేయటంతో ఆలయ పునర్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.రూ 80 లక్షల తోపాటు నాయకులు గ్రామ పెద్దలు దాతల సహాయముతో ఆలయములో అధునాతనంగా నిర్మించి మండల భక్తులకు ప్రజలకు త్వరలోనే భగవంతుని దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు

## కట్టా. సుధాకర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి.

**అనేక ప్రాంతాల్లో త్రాగునీరు సమస్య తీర్చిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నేదురుపల్లి జనార్ధన్ రెడ్డి.**

**రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా నేను దూరు మల్లి జనార్దన్ రెడ్డి అభిమానులే నేటి నాయకులు.**

**నేదురు మల్లి కుటుంబాన్ని ఇప్పటికీ ఆదరిస్తు అభిమానిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.**

**నేదురుమల్లి జనార్దన్ రెడ్డికి అతి సన్నిహితుడైన కట్టా. సుధాకర్ రెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి నేదురు మల్లి రాజ్యలక్ష్మి.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా. సుధాకర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి నేదురు మల్లి రాజ్యలక్ష్మి. గురువారం నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలోని కట్టా. సుధాకర్ రెడ్డి నివాదానికి చేరుకున్న మాజీ మంత్రి నేదురుపల్లి రాజ్యలక్ష్మి ఆయనను పరామర్శించారు. ఇటీవల కాలుజారి బాత్రూంలో పడడంతో కాలు జాయింట్ తొలగడంతో చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సుధాకర్ రెడ్డిని ఆమె పరామర్శించారు. కొద్దిసేపు కుటుంబ సభ్యులతో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాటి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నేదురుమల్లి జనార్దన్ రెడ్డి. చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయి ఉన్నాయని వారు గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో నేదురు మల్లి జనార్దన్ రెడ్డి ఎంతోమంది నాయకులను తయారు చేశారని వారి అభిమానం లేదు మల్లి కుటుంబం పై ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందని ఆమె గుర్తు చేశారు. అలాగే నేదురు మల్లి జనార్దన్ రెడ్డిని తన శ్వాస ఉన్నంతవరకు మరిచిపోనని కట్ట సుధాకర్ రెడ్డి అన్నారు. అనంతరం ప్రస్తుతం నియోజకవర్గం లోని స్థానిక రాజకీయం గురించి చర్చించుకున్నారు. నియోజకవర్గంలో చిన్నచిన్న విభేదాలతో నాయకులలో వెలితి ఉందని వాటిని మంచి హృదయముతో సర్దుకొని పోయి జగనన్న ను 2024లో తిరిగి ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని ఆమె అన్నారు. నియోజకవర్గంలో పార్టీలోకి కొత్తగా వచ్చిన వాళ్ళకి పెద్దపీట వేసి పార్టీని నమ్ముకున్న సీనియర్స్ ను పక్కనపెట్టి నియోజకవర్గం లో సీనియర్ నాయకులు ఇబ్బంది పడే విధంగా ప్రస్తుతం జరుగుతుందని దీనిని సహించలేకపోతున్నానని కట్టా సుధాకర్ రెడ్డి ఆమెతో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి పాలన నుండి నేటి పాలన వరకు ఎన్నో ఇబ్బందులు ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొంటేనే రాజకీయమని ఆమె గుర్తు చేశారు. వైసిపి తరఫున రాజకీయంలోకి వస్తున్నట్లు అందర్నీ మమేకం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట జడ్పిటిసి కట్టా. జ్యోతి రెడ్డి. మేనకూరు సర్పంచ్ సురేష్. కట్టా. కమలాకర్ రెడ్డి. శివాలయ ఆలయ చైర్మన్ నల్లు. కస్తూరయ్య. ఓలిలి మండల వైసిపి నాయకులు సుబ్బారావు తోపాటు కేఎస్ఆర్ కన్స్ట్రక్షన్ మేనేజర్ షేక్ రఫీ. అకౌంటెంట్ నరేంద్ర. ఇంజనీర్ నవాజ్. పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో మృతి

## శోకసంద్రంలో అంగన్‌వాడీలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో జి.జైనకుమారి (58) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించారు. ఆమె గత నెలరోజులుగా అనారోగ్యంకుగురై చెన్నైలో చికిత్స పొందుతూ వ్యాధినయం కానందున అకస్మాత్తుగా కన్నుమూశారు. జైనకుమారి 2002లో ఆత్మకూరులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌గా పనిచేసిన జైనకుమారి ఇతర ప్రాంతాలకు బదిలీ కాగా ఈఏడాది మార్చిలో సిడిపివోగా పదోన్నతిపొంది ఆత్మకూరు సిడిపివోగా బాధ్యతలు స్వీకరించి పనిచేస్తున్నారు. అయితే ఆమె అనారోగ్యానికిగురై అకస్మాత్తుగా మృతిచెందగా స్థానిక ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు శోకసంద్రంలో తల్లడిల్లారు. జైనకుమారి చెన్నైలె మృతిచెందగా ఆమె పార్థవదేహాన్ని స్వస్థలమైన గుంటూరుకు తరలించనున్నారని చెబుతున్నారు. జైనకుమారి మృతికి ఐసిడిఎస్ ఏసిడిపివో పి.సునీలత, ఇన్‌చార్జ్ సిడిపివో ఎం.రత్నమ్మ, సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, విజయలక్ష్మి, కస్తూరి, రమాదేవి, పద్మావతి, సురేఖ, సుబ్బరత్నమ్మ, కార్యాలయ సిబ్బంది రమేష్, కరీమా, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్‌కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ప్రాజెక్టు కమిటీ నాయకులు, సెక్టార్‌లీడర్లు, ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనుమసముద్రంపేట, సంగం, చేజర్ల మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, తదితరులు ప్రగాఢ సంతాపం, శ్రద్ధాంజలి తెలిపి బాధాతప్త హృదయంతో జైనకుమారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. జైనకుమారి ఆకస్మిక మృతికి ఆంధ్రప్రదేశ్‌యూనియన్ ఆఫ్ వర్కింగ్‌జర్నలిస్ట్స్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్ఆర్‌పల్లి జెడ్పీహైస్కూల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మెన్, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య ప్రగాఢసంతాపం వ్యక్తం చేసి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె మృతి అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు.

## సిడిపివో జైనకుమారికి ఘననివాళు

## లర్పించిన ఐసిడిఎస్ సిబ్బంది



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో జి.జైనకుమారికి స్థానిక ఐసిడిఎస్ సిబ్బంది ఘననివాళులర్పించారు. జైనకుమారి అనారోగ్యానికి గురై నెలరోజులుగా చెన్నైలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. సమాచారం అందగానే దిగ్భ్రాంతికి గురైన ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ కార్యాలయంలో జైనకుమారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.చారు. జైనకుమారి మృతి అత్యంత విచారకరమని, ఆమె మరణం తమను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని వారు పేర్కొన్నారు. జైనకుమారి ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గలోకప్రాప్తి లభించాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ సిడిపివో ఎం.రత్నమ్మ, సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, విజయలక్ష్మి, ఎన్.నాగేశ్వరి, కస్తూరి, కార్యాలయ సిబ్బంది రమేష్, కరీమా,అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, యూనియన్ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.రమణమ్మ, పి.సుజాత, గుల్జార్‌బేగమ్, జి.సుప్రజ, కె.చెంచులక్ష్మి, కె.చెంచమ్మ, హమీదా, సుధారాణి, షేక్ షకీలా, వాణిశ్రీ, వేణుకుమారి, నరసమ్మ, వెంకటలక్ష్మి, సరస్వతి తదితరులు జైనకుమారి చిత్రపటానికి పూలమాలవేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు.

# జగనన్న సంక్షేమరాా దేశానికే ఆదర్శం







## -అన్నివర్గాల్లో సంతోషం

## -నూతన వ్యవస్థలతో సౌకర్యం

## -డాక్టర్ "చిల్లూరు"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శవంతమని, రాష్ట్రంలోని అన్నివర్గాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని, నూతన వ్యవస్థలు అందరికీ అత్యంత సౌకర్యవంతంగా ఉన్నాయని ఆత్మకూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు గురువారం ఆత్మకూరు పట్టణంలోని మెప్మాసచివాలయంలో మళ్ళీ జగనే ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో డాక్టర్ ఆదిశేషయ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత పార్టీ నాయకులంతా సచివాయం సమీపంలో వైసిపి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో ఆ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం నుండి అందిన సంక్షేమఫలాల బోర్డులను ఆవిష్కరించారు. ఈవివరాల కిట్‌లను ప్రజలకు పంపిణీ చేశారు. సచివాలయ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. పలువురు మహిళలతో కూడా వారు మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపథకాల ద్వారా తామంతా ప్రయోజనం పొందామని, ఎంతో సంతోషంగా ఉన్నామని, మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కావాలని వారంతా నాయకులకు తెలిపారు.

ఈసందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుండే రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం గురించి, వారి సౌలభ్యం గురించి, ఆర్థికవెసులుబాటు గురించి యోచించారని, దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా కొంగ్రొత్తతరహా పథకాలను అమలు చేస్తున్నారని, అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నారని, పార్టీలు,కుల,మతాలకతీతంగా అర్హులకు సంక్షేమఫలాలందిస్తున్నారని, డిబిటి, నాన్‌డిబిటి పథకాలద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలులోకి తెచ్చిన సచివాలయ, వాలెంటరీ వ్యవస్థలు ప్రజలకు పాలన చేరువచేశాయని, వారిముంగటనే ప్రభుత్వ సేవలు లభిస్తున్నాయని డాక్టర్ చిల్లూరు పేర్కొన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మళ్ళీ అధికారం చేపడితే మరిన్ని ప్రయోజనాలు ప్రజలకు చేకూరగలవని ఆదిశేషయ్య పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అన్ని పథకాలు సక్రమంగా అమలు కావాలని, అన్ని సమస్యలు పరిష్కారం కావాలని స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో, పట్టుదలగా కృషిచేస్తున్నారని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారని, బోలెడు ప్రణాళికలు రూపొందించారని ఆదిశేషయ్య పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ విక్రమ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అఖండమెజారిటీతో గెలిపించాలని, మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ ఆదరించాలని డాక్టర్ చిల్లూరు కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సయ్యద్ నౌషాద్‌బేగమ్, కొప్పోలు రమాదేవి, పుచ్చలపల్లి రాధిక, గంధళ్ళ వేణు, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, దగ్గుమాటి శివకోటారెడ్డి, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్‌బాషా, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొప్పోలు చిన్నపురెడ్డి, కలామ్, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలెంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# సిడిపివో జైనకుమారికి ఘననివాళు

# లర్పించిన ఐసిడిఎస్ సిబ్బంది



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో జి.జైనకుమారికి స్థానిక ఐసిడిఎస్ సిబ్బంది ఘననివాళులర్పించారు. జైనకుమారి అనారోగ్యానికి గురై నెలరోజులుగా చెన్నైలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. సమాచారం అందగానే దిగ్భ్రాంతికి గురైన ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ కార్యాలయంలో జైనకుమారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.చారు. జైనకుమారి మృతి అత్యంత విచారకరమని, ఆమె మరణం తమను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని వారు పేర్కొన్నారు. జైనకుమారి ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గలోకప్రాప్తి లభించాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ సిడిపివో ఎం.రత్నమ్మ, సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, విజయలక్ష్మి, ఎన్.నాగేశ్వరి, కస్తూరి, కార్యాలయ సిబ్బంది రమేష్, కరీమా,అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, యూనియన్ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.రమణమ్మ, పి.సుజాత, గుల్జార్‌బేగమ్, జి.సుప్రజ, కె.చెంచులక్ష్మి, కె.చెంచమ్మ, హమీదా, సుధారాణి, షేక్ షకీలా, వాణిశ్రీ, వేణుకుమారి, నరసమ్మ, వెంకటలక్ష్మి, సరస్వతి తదితరులు జైనకుమారి చిత్రపటానికి పూలమాలవేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు.

## 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** రాష్ట్ర వ్యాప్తంగా 108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ను 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బల్లి.కిరణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ముఖ్యమంత్రి 108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని అమలుచేయించాలని కోరుతూ వినతి ఇచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న108 అంబులెన్స్ సర్వీస్ లో పనిచేస్తున్న ఇ ఎం టీ, పైలట్ లకు ముఖ్యమంత్రి హామీని అమలు చేయించాలని కోరారు. దీనికి స్పందించిన ప్రవీణ్ ప్రకాష్ 108 ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన రాష్ట్ర సంయుక్త ప్రెసిడెంట్ నార్ల మహేష్, పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి చంద్రబాబును గెలిపించండి చెందేటి సుజాత



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రానున్న ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు బుద్ధి చెప్పి, తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత గుంటమడుగు సుగుణమ్మలు అన్నారు. నాయుడుపేట పట్టణంలోని పోగ గొట్టం కాలనీలో లో మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు గురువారం వారు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక మహిళా నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అరాచకాలను వివరించారు.అనంతరం చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుపాకుల కన్నెమ్మ,తెలుగు మహిళా నాయకురాళ్ల భవాని,లక్ష్మి, సుజాత, సుభాషిణి, వాణి, సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన కావ్య కృష్ణారెడ్డి.

**కావలి మేజర్ న్యూస్:**



కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితీ పులి వెంకటనారాయణ-వెంకటలక్ష్మి కుమారుడు రాంబాబు వివాహానికి గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి వారు నిండు నూరేళ్లు దైవ దీవెనలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

# పోగ్గొట్టం కాలనీకి తీరిన కరెంటు కష్టాలు

**విద్యుత్ మీటర్లకు అప్లై చేసుకోండి-నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈ పేర్నాటి వెంకటస్వామి**

**వైసీపీ సీనియర్ నాయకులు కట్టా. సుధాకర్ రెడ్డి, 786 రఫీలకు అభినందనలు**

**పొగ్గోటం కాలనీవాసుల్లో వెలు విరిసిన ఆనందం**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని పోగొట్టం కాలనీ వాసులకు కరెంట్ కష్టాలు తీరాయి. నిరుపేదలు ఎంతోకాలంగా గృహాలు నిర్మించుకుని వాటికి విద్యుత్ కనెక్షన్ లేక ఇబ్బంది పడుతున్నారు. పొగటం స్థలం కాస్త వెంకటగిరి రాజావారిదని కోర్టులో కేసు జరుగుతుండడంతో మున్సిపల్ అధికారులు అటు విద్యుత్ శాఖ అధికారులు ఆ గృహాలకు మీటర్లు మంజూరు చేయలేదు.దీంతో స్థానిక ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు కట్ట సుధాకర్ రెడ్డి, రఫీ లకు సమస్య గురించి వివరించారు. సమస్య పరిష్కారానికి ఈ నాయకులు పోరాటం చేసిన సంగతి కూడా తెలిసిందే... ఈ క్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కట్టా. సుధాకర్ రెడ్డి 786 రఫీలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విజయ్ సాయిరెడ్డిలకు సమస్య వివరించారు.వారు విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నుంచి స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**విద్యుత్ మీటర్లకు అప్లై చేసుకోండి-నాయుడుపేట ఎలక్ట్రికల్ ఏఈ పేర్నాటి వెంకటస్వామి**

పోగొట్టడం కాలనీలో గృహాలు నిర్మించుకున్న పేదలు విద్యుత్ మీటర్లకు అప్లై చేసుకోవాలని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈ పెర్నాటి వెంకటస్వామి కోరారు. మీటర్ల కావలసినవారు టెంపరరీ విద్యుత్ మీటరు ఇప్పించాలంటూ అఫిడవిట్ తీసుకోవాలన్నారు. అదేవిధంగా గృహ విస్తీర్ణం సర్వే నంబర్ తో పాటు... విద్యుత్ సర్వీసులను విద్యుత్ శాఖ ఎప్పుడైనా తొలగించుకున్నటుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదంటూ నోటరీ తీసుకోవాలన్నారు. అప్లికేషన్ ఫారం రెండు ఫోటోలతో విద్యుత్ కార్యాలయానికి వచ్చి మీటర్లకు నమోదు చేసుకోవాలని సూచించారు.

**పోగొట్టడం కాలనీవాసులలో వెల్లి విరిసిన ఆనందం**

మీటర్లు ఇప్పిచ్చేందుకు కృషిచేసిన సీనియర్ నాయకులు కట్ట సుధాకర్ రెడ్డి 786 రఫీ లను కాలనీ వాసులు పొగడ్తలతో ముంచెత్తారు. తమ జీవితకాలం వారికి రుణపడి ఉంటామన్నారు. మీటర్ల వస్తాయో గృహాలు వదులుకొని పోవాల్సి వస్తుందొనన్న సందేహం లో ఉన్న కాలనీవాసులకు ఒక్కసారిగా విద్యుత్ మీటర్లు అనుమతులు మంజూరు చేయడంతో వారిలో ఆనందం వెల్లి విరిసింది.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో 11వ వార్డులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అవార్డు నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు 11వ వార్డు ఇంచార్జ్ ఆత్మకూరు రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందుతున్నాయా, లేదా అని ప్రతి గృహానికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలను చూసి మరల జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయాలని జగనే ముఖ్యమంత్రి కావాలని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అందుతాయని ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం వార్డ్ లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. వార్డులో ఉన్న పెద్ద వయసు వారిని ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్ అందుతుందా లేదా అని చిరునవ్వుతో వారిని పలకరిస్తూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా ఇంకా మీకు ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని ,అక్కడి ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ పట్టణ వైసీపీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, కుందుర్తి బ్రదర్స్ వైఎస్ఆర్సిపి నాయకులు వార్డు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో స్టాల్స్ ను తనిఖీ చేసిన చీఫ్ సెక్యూరిటీ అధికారులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నెల్లూరు నుంచి వచ్చిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్స్ ప్రతి షాపును క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు లేని వస్తువులను దుకాణ సముదాయంలో అమ్ముతున్నారా, లేదా వారికి వారికి ఇచ్చిన పరిధిని మించి ఏమైనా బయటికి వచ్చాయా అనే విషయాలను క్షుణ్ణంగా అధికారులు పరిశీలించారు. అనంతరం అక్కడ దుకాణ యజమానుదారులకు కొన్ని సూచనలు సలహాలు చేశారు. ప్రతి నెల తనిఖీల్లో భాగంగా వచ్చినట్లు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్యూరిటీ అధికారులు మరియు కావలి ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.



ముత్తుకూరు నవంబర్ 16( మేజర్ న్యూస్) కృష్ణపట్నం గ్రామ సచివాలయంలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్, అపోలో ఫౌండేషన్, కృష్ణపట్నంగ్రామ పంచాయతీ, సంయుక్తంగా గురువారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. డెర్మటాలజిస్ట్ (స్కిన్ డాక్టర్), గైనకాలజీ, డాక్టర్, డెంటల్, జనరల్ ఫిజీషియన్ మరియు హోమియోపతి హెల్త్ క్యాంపు నిర్వహించగా ఈ ఉచిత వైద్య శిబిరానికి 189 మంది హాజరై వివిధ రకాల వ్యాధులకు సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మందులను ఉచితంగా తీసుకోవడం జరిగింది. నాణ్యమైన మందులను రోగులకు ఫౌండేషన్ అందించింది. ల్యాబ్ పరీక్షలు, దంత చికిత్స, స్త్రీల ఆరోగ్యం, చర్మ చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమం నందుఅదానీ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్, డాక్టర్ ఆర్. గాయత్రి, డాక్టర్ సిహెచ్. సుహర్షన్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ ఎం. సురేష్, డాక్టర్ కార్తీక్, టి.రవీంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన జపాన్

## రాయబార కార్యాలయ ఉన్నతాధికారుల బృందం





తడ మేజర్ న్యూస్ :భారత్ లోని జపాన్ రాయబార కార్యాలయ ఆర్థిక మంత్రి శ్రీమతి క్యోకో హొకుగో నేతృత్వంలోని నలుగురు రాయబార కార్యాలయ ఉన్నతాధికారుల బృందం గురువారం శ్రీసిటీని సందర్శించింది. ఆర్థిక మంత్రితో పాటు ఎంబసీ ప్రథమ కార్యదర్శులు మసాహిరో కవాకమి, జునిచిరో సుజుకి, చెన్నైలోని జపాన్ కాన్సులేట్ అధికారి శ్రీమతి నవోకో యుజావా ఈ పర్యటనలో పాల్గొన్నారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) వారికి సాదర స్వాగతం పలుకగా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ వారికి శ్రీసిటీ ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు.

శ్రీసిటీ వ్యాపార సామర్థ్యం, పరిశ్రమ అనుకూల వాతావరణం పట్ల క్యోకో హొకుగో సంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలో 'నంబర్ వన్' ఇండస్ట్రియల్ పార్కుగా పేరుగాంచిన శ్రీసిటీ అభివృద్ధిని వీక్షించడం సంతోషంగా ఉందన్నఆమె, శ్రీసిటీ వ్యాపార సామర్థ్యాన్నిజపనీస్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి పరిచయం చేసి, ఇక్కడ మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు సిఫార్సు చేస్తామన్నారు.

జపాన్ రాయబార కార్యాలయ ఆర్థిక మంత్రి నేతృత్వంలోని అధికారుల బృందం

శ్రీసిటీ సందర్శన పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా గుర్తించబడిన శ్రీసిటీలోని వ్యాపార అనుకూల వాతావరణం, మౌళిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రభుత్వ సహకారం నిస్సందేహంగా వీరిని ఆకర్షించడంతో పాటు పెట్టుబడులను పెంచడానికి దోహదం చేస్తాయన్నారు. జపనీస్ భారీ పరిశ్రమలకు తోడ్పాటును అందించే సరఫరా గొలుసు సంస్థలు తమ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహక పర్యావరణ ఇక్కడ ఉందని ఆయన పేర్కొన్నారు.

శ్రీసిటీని నేరుగా వీక్షించడం, వ్యాపార అవకాశాలను అంచనా వేయడం, మరిన్ని జపనీస్ పెట్టుబడుల సాధ్యాసాధ్యాలను పరిశీలించడం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారుల బృందం పర్యటన సాగింది. చర్చల సందర్భంగా పలు ప్రశ్నల ద్వారా శ్రీసిటీ గురించిన పలు అంశాలను తెలుసుకునేందుకు వీరు ఆసక్తిని కనబరిచారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను సందర్శించడంతో పాటు శ్రీసిటీలోని జపనీస్ పరిశ్రమల ప్రతినిధులతో వీరు సమావేశమై చర్చించారు.

# ప్రజలకు చేరువగా మెరుగైన పోస్టల్ సేవలు.....

## సూపరింటేండెంట్. అహ్మద్ హుస్సేన్..

సంగం.మేజర్ న్యూస్.తపాలా శాఖలో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్, సేవింగ్స్, సుకన్య సమృద్ధి యోజన,పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఐపిపిబి బ్యాంకింగ్ సేవలు, స్టాంప్స్ కలెక్షన్,మెయిల్స్, పార్శెల్ వంటి పథకాలు ఉంటాయని,వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలను భాగస్వామ్యులను చేయాలని ఆత్మకూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అహమ్మద్ హుస్సేన్ అన్నారు.గురువారం సంగం ఉపతపాలా కార్యాలయంలో అనుమసముద్రం పేట, గుంపర్లపాడు మరియు సంగం గ్రామీణ పోస్టల్ ఉద్యోగులతో ఆయన అవగాహనా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ డివిజన్ స్థాయి గ్రామీణ తపాలా ఉద్యోగులు పోస్టల్ సేవలను గురించి ప్రజలకు వివరించాలన్నారు.డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా జనంలోకి మనం, ప్రతి ఇంటా పొదుపు పంట వంటి వినూత్న కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి లావాదేవీలు పెంపొందించి, సబ్ డివిజన్ ని ప్రగతి పదంలో ఉంచాలన్నారు.అలాగే ఐపిపిబి మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం బ్యాంకింగ్



సేవాలందించాలనే లక్ష్యంతో ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు ఏర్పాటు చేయబడిందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగం సబ్ పోస్టు మాస్టర్ కె. అనుదీప్, మెయిల్ ఓవర్ సీర్ సిహెచ్.వెంకయ్య,జి.డి.ఎస్.స్టాఫ్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన బొల్లినేని

వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరు మండలం బత్తిన వారి పల్లి గ్రామానికి చెందిన పత్తిపాటి కృష్ణయ్య తండ్రి ప్రత్తిపాటి నరసయ్య అంత్యక్రియలకు ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు హాజరయ్యారు నరసయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించాలని కోరుకున్నారు ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ దంతులూరు వెంకటేశ్వరరావు మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి స్థానిక తెలుగుదేశం నాయకులు ఉన్నారు

## స్వామి అమ్మవార్ల ఉండి లెక్కింపు....

## ఈవో వరప్రసాద్...



సంగం. మేజర్ న్యూస్. సంగం మండల కేంద్రం లోని శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయం లో ఈఓ వర ప్రసాద్ హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు.జూన్ నుండి నవంబర్ వరకు భక్తులు స్వామి అమ్మవార్ల కు సమర్పించిన కానుకలను లెక్కించారు.5 నెలల 19 రోజులకు గాను 73 వేల 492 రూపాయిలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఇటీవల ఆలయాల లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ముందుగా హుండీ లెక్కించడం జరిగిందని తెలిపారు.

## అగ్రికల్చర్ కార్యాలయాన్ని సందర్శన...

## జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్.రాజు.....



సంగం.మేజర్ న్యూస్. సంగం అగ్రికల్చర్ కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్ రాజు గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎరువులు,విత్తన నిల్వల పై స్థానిక అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీహరి తో చర్చించారు.అనంతరం ఆయన మండల పరిధిలోని తరుణవాయి అర్బికే ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎ బి తీర్మానం ప్రకారం ఈ నెల 20 నుండి డెల్టా రైతులకు సాగునీరు విడుదల చేస్తారని తెలిపారు.ఈ మేరకు డెల్టా రైతులు నీరు విడుదల చేసిన వెంటనే నార్లు పోసుకోవాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో రైతులకు ఎరువులు,విత్తనాలు కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేన నెల్లూరు జిల్లా ప్రధాన

## కార్యదర్శిగా కొనిదల సందీప్

నెల్లూరు మేజర్ న్యూస్ కాపు సంక్షేమ శాఖ వ్యవస్థాపక అధ్యక్షులు హరి రామ జోగయ్య సూచనల మేరకు జిల్లా అధ్యక్షుడు సుధా మాధవ్ నియమిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ద్వారా నియామక పత్రాన్ని అందజేశారు. జనసేన పార్టీకి మద్దతుగా నిలుస్తూ రానున్న రోజుల్లో యువతకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాల పై అవగాహన కల్పించేందుకు సదస్సులు కాపు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేయటం వంటి అనేక సామాజిక కార్యక్రమాలు ద్వారా తన వంతు సహాయకారిగా నిలుస్తానని సందీప్ తెలిపారు. సందీప్ కావలి పట్టణ వాస్తవులు కావడంతో కాపు సంక్షేమ శాఖ కావలి నియోజకవర్గం అధ్యక్షులు సాదు శ్రీధర్ కావాలి నుంచి జనసేన, కే ఎస్ ఎస్ నాయకులు వెంగల శెట్టి కళ్యాణి,పొబ్బా సాయి తదితరులు పాల్గొన్నారు...

# సోమశిల నీటి కేటాయింపులలో వివక్ష తగదు.




## బిసోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు.

**కావలి మేజర్ న్యూస్:**సోమశిల జలాశయ నీటి కేటాయింపుల్లో వివక్ష తగదని డెల్టా, నాన్ డెల్టాలుగా విభజించి డెల్టా రైతులకు మాత్రమే లబ్ధి చేకూర్చేలా నీటి కేటాయింపులు జరగటం హేయమైన చర్యని సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు ఆరోపించారు. గురువారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ, ఐఏబి సమావేశంలో నీటి పంపకాలలో నెల్లూరు పెద్దలు అందరూ కలిసి మెట్ట ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. సోమశిల జలాశయం లో ఉన్న నీటిని ప్రతిసారి మొదటి క్రాపుకు రెండో క్రాపుకు వారికే నీటి కేటాయింపులు జరిపితే మెట్ట రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మెట్ట ప్రాంతం మూడు లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని వీటిని పండించుకునే రైతులు పరిస్థితిని ఆలోచించకుండా నీటి కేటాయింపులు జరపటంలో మతలబు ఏంటని ప్రశ్నించారు. ఆ సమావేశంలో ఉన్న కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి కూడా అల్లూరుకు నీటిని కేటాయించమనటం మంచి పద్ధతి కాదన్నారు. మెట్ట ప్రాంతాలుగా ఉండే దగదర్తి బోగోలు, కావలి, జలదంకి మండలాల, రైతాంగానికి ఏమి సమాధానం చెప్పగలరని ఆయన ప్రశ్నించారు. నీటి కేటాయింపులలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇద్దరు కూడా మెట్ట ప్రాంత రైతులు గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. త్వరలోనే మెట్ట ప్రాంత రైతులందరుతో కలిసి ఒక నిర్ణయం తీసుకొని అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గతంలో సోమశిల జలాశయంలో 30 టీఎంసీలు నీరు ఉన్నా త్రాగునీటితోపాటు అన్ని ప్రాంతాలకు సర్దుబాటు చేసిన పరిస్థితి కూడా ఉందన్నారు .అయితే ఇప్పుడు ఇలాంటి పరిస్థితులపై ఎవరూ మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు .దీనిపై ఆయకట్టుదారులందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేసి కార్య చరణ మొదలు పెడతామని ఆయన తెలిపారు.

# దాతల దాతృత్వంతో విద్యార్థినికి చేయూత



కోట మేజర్ న్యూస్ శ్రీ శిరిడి సాయి అక్షయ సేవా సమితి ద్వారా దాతల దాతృత్వంతో మనుబోలు వాస్తవ్యులు పడమటి వాళ్లు థామస్ కుమార్తె పి కావ్య పదవ తరగతిలో 593 మార్కులు, ఇంటర్మీడియట్ బైపీసీలో 978 మార్కులు సాధించి, అత్యున్నత ప్రతిభ కనపరచి గవర్నమెంట్ కాలేజీలో మెడిసిన్ సీటు సాధించడం జరిగింది. కావ్య తల్లిదండ్రులు గ్రామంలో కూలి పని చేసి ముగ్గురు ఆడపిల్లలను చదివిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారిని శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి వారు గమనించి 10,000 రూపాయలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అల్లం రమణయ్య,ఆవుల సుబ్బయ్య, పెళ్లూరు కోటేశ్వర్ రెడ్డి, వెంపులూరు బాబురావు, పన్నగా సాయి తదితరులు పాల్గొన్నారు.

# 2024 లో జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందాం: పోలంరెడ్డి

## ముఖ్యఅతిదిగా హాజరైన ఎంపిపి, జడ్పీటీసీ

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సియం జగన్ మోహన్ రెడ్డి ని 2024 లో మరొమారు ముఖ్యమంత్రి ని చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు.మండలంలోని కలవకూరు సచివాలయం పరిధిలో మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అను కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సియం జగన్ మోహన్ రెడ్డి 2019 నుండి ఈ నాలుగు సంవత్సరంలో కలవకూరు గ్రామ సచివాలయం పరిధిలోని లబ్దిదారులకు ఎంతేంత లబ్ది చేకూరిందొ ప్రజలకు వివరించారు.ఇలాంటి సంక్షేమం రానున్న



రోజుల్లో ప్రజలకి అందాలంటే మరోసారి 2024 లో జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి సియం చిత్రపటానికి పాలాభిషేకం చేసి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,ఎంపిడిఓ సురేష్ బాబు,జేసీస్ కన్వీనర్ కరుణం రఘు నాయుడు, అనకవోలు సర్పంచ్ అర్ధమాల చెంచురామయ్య,నాయకులు తుమ్మల కోటి, గురవయ్య, నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ ఇలుపూరి నాగరాజు, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల మీట్

పెళ్లకూరు మేజర్ న్యూస్ :మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు నేడు ఉదయం పది గంటలకు మండలం సాధారణ సర్వ సభ్య సమావేశం జరునున్నట్లు మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హాజరువుతారని వారు పేర్కొన్నారు.ఈ సమావేసానికి మండలంలోని జడ్పీటీసీ సభ్యులు,ఎంపిటిసి సభ్యులు, అన్ని పంచాయతీ ల సర్పంచ్ లు, ఆయా శాఖల అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమంని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ప్రత్యేక అధికారుల నియామకం

ఉదయగిరి మేజర్ న్యూస్ఉదయగిరి మండలంలో త్వరలో జరగనున్న కులగనన సర్వే పరివేక్షణకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు తప్పసముద్రం కొండాయపాలెం సచివాలయాలకు ఈవోపీఆర్డి మల్లికార్జున తిరుమలాపురం వెంగళరావునగర్ సచివాలయాలకు ఎంఈఓ 2 తోట శ్రీనివాసులు ఉదయగిరి ఒకటి రెండు సచివాలయాలకు పిఆర్ఏఈ శ్రీనివాసరాజు కృష్ణంపల్లి నేలటూరు సచివాలయాలకు ఏపీఓ శ్రీనివాసరావు బండ గాని పల్లి శకునాలపల్లి సచివాలయాలకు ఏవో ఆంజనేయ నాయక్ ఉదయగిరి శ్రీ చెరువుపల్లి సచివాలయాలకు ఏపిఎం ఎండి కాజా రహమతుల్లాను నియమించామన్నారు వీరు వాలంటీర్లు సచివాలయ సిబ్బందిని సమన్వయ పరుచుకుని సర్వే పక్కగా నిర్వహించాలన్నారు

## తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ



**ఉదయగిరి మేజర్ న్యూస్** దుత్తలూరు సీతారాంపురం మార్గాల్లో ఇంటి స్థలాలు కోల్పోయిన లబ్ధిదారులకు అ విధంగా పొలాలు కోల్పోయిన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని ఆర్డిఓకే మధులత భరోసా ఇచ్చారు బోడబండ వద్ద ఉన్న క్వారీ బ్లాస్టింగ్ కు అనుమతులు కోరుతూ హైవే రోడ్డు పనులు గుత్తేదారులు కోరికపై ఆమె పరిశీలించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు అనంతరం నుంచి అజిత్ స్వీకరించారు ఈ కార్యక్రమంలో డిటి ఫాజిహా తదితరులు పాల్గొన్నారు

## విగ్రహా ప్రతిష్ట మహొత్సవం



**ఉదయగిరి మేజర్ న్యూస్** మండలంలోని గన్నేపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో గురువారం వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహొత్సవం జరిగింది ఆలయ శుద్ధి గణపతి పూజ విగ్రహాల ప్రతిష్ట అభిషేకాలు పూర్ణ హొమం కుంబాభిషేకాలను నిర్వహించారు అనంతరం సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వ్యవసాయ కళాశాల డీనుగా గోపికృష్ణ



ఉదయగిరి మేజర్ న్యూస్ ఉదయగిరి పట్టణంలోని మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేటెడ్ డీన్ గా అదే కళాశాలలో వ్యవసాయ విస్తరణ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గోపికృష్ణ గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా కళాశాల విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకులు బోధ నేతల సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛమ్ అందచేసి అభినందనలు తెలిపారు ఇక్కడ పనిచేస్తున్న అసోసియేటెడ్ డిన్ కరుణ సాగర్ పదోన్నతి పై విశ్వవిద్యాలయంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారిగా నియమించబడ్డారు

# కాదలూరు లో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు సీఎం గా కావాలి






**తడ మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంను మండల కన్వీనర్ కెలివి ఆర్ముగం గారు మరియు కాదలూరు సర్పంచ్ మస్తానమ్మ అధ్వర్యంలో తడ మండంలోని కాదలూరు సచివాలయంలో గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలు గా ఏ ఎం సీ చైర్మన్ మారంరెడ్డి కృష్ణారెడ్డి గారు, డీ ఏ ఏ బీ మెంబెర్ మునిష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఆర్ముగం మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ద్వారా నేరుగా వాళ్ల ఖాతాల్లో డబ్బులు జమవుతుంది అని నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల మరియు ప్రభుత్వ వైద్యశాలల రూపురేఖలు మారాయని కావున మరల అభివృద్ధి సంక్షేమాలు ప్రజలకు చేరువ కావాలంటే రాబోయే 2024 ఎన్నికల్లో సూళ్లూరుపేట శాసన సభ్యులు గా శ్రీ కిలివేటి సంజీవయ్య గారి ను అత్యధిక మెజార్టీగా గెలిపించి మనకు మంచి చేసే ప్రభుత్వం జగనన్న మళ్ళీ గెలిపించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జే సీ ఎస్ కన్వీనర్ సుందర్ రెడ్డి ,ఎంపిటిసి జయంతి వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,మురుగన్ రెడ్డి ,శివకుమార్ ,మరియు రమేష్ ,దేసింగ్ మరియు వైఎస్సార్సీపీ కార్యకర్తలు, వాలంటీర్స్,సచివాలయం కన్వీనర్ లు,గృహ సారథులు మరియు సూళ్లూరుపేట సోషల్ మీడియా కన్వీనర్ గోకుల్ మావళ్ళపాటి పాల్గొన్నారు

# రూ 80. లక్షలతో ఆనందవల్లి ఆగర్తేశ్వర ఆలయ నిర్మాణం.





**కట్టా సుధాకర్ రెడ్డి దంపతుల ప్రోత్సాహంతో మంత్రివర్యులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో నిర్మాణ పనులు వేగవంతం.**

**నాపై నమ్మకంతో నన్ను చైర్మన్ గా నియమించిన పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు.**

**వారికి నేనెప్పుడూ రుణపడి ఉంటా చైర్మన్ నల్లు కస్తూరయ్య.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజన్ న్యూస్.** నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో శిథిలావస్థకి చేరుకున్న ఆనంద వల్లి ఆగర్తేశ్వర స్వామి ఆలయమును అధునాతన హంగులతో ఆలయ నిర్మాణ పనులు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నల్లు. కస్తూరయ్య తెలియజేశారు. గురువారం దేవదాయ శాఖకు సంబంధించిన ఈవో వి ఆనంద్ తో కలిసి గ్రామములో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం శిథిల సిద్ధికి చేరుకోవడంతో స్థానిక వైసిపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి కట్టా. సుధాకర్ రెడ్డి. నాయుడుపేట జడ్పిటిసి కట్టా. జ్యోతి రెడ్డి. దంపతుల ప్రత్యేక చొరవతో మంత్రివర్యులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి దేవదాయ శాఖ నుండి 80 లక్షల రూపాయలు మంజూరు చేయటంతో ఆలయ పునర్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.రూ 80 లక్షల తోపాటు నాయకులు గ్రామ పెద్దలు దాతల సహాయముతో ఆలయములో అధునాతనంగా నిర్మించి మండల భక్తులకు ప్రజలకు త్వరలోనే భగవంతుని దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు

## కట్టా. సుధాకర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి.

**అనేక ప్రాంతాల్లో త్రాగునీరు సమస్య తీర్చిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నేదురుపల్లి జనార్దన్ రెడ్డి.**

**రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా నేను దూరు మల్లి జనార్దన్ రెడ్డి అభిమానులే నేటి నాయకులు.**

**నేదురు మల్లి కుటుంబాన్ని ఇప్పటికీ ఆదరిస్తు అభిమానిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.**

**నేదురుమల్లి జనార్దన్ రెడ్డికి అతి సన్నిహితుడైన కట్టా. సుధాకర్ రెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి నేదురు మల్లి రాజ్యలక్ష్మి.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా. సుధాకర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి నేదురు మల్లి రాజ్యలక్ష్మి. గురువారం నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలోని కట్టా. సుధాకర్ రెడ్డి నివాదానికి చేరుకున్న మాజీ మంత్రి నేదురుపల్లి రాజ్యలక్ష్మి ఆయనను పరామర్శించారు. ఇటీవల కాలుజారి బాత్రూంలో పడడంతో కాలు జాయింట్ తొలగడంతో చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సుధాకర్ రెడ్డిని ఆమె పరామర్శించారు. కొద్దిసేపు కుటుంబ సభ్యులతో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాటి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నేదురుమల్లి జనార్దన్ రెడ్డి. చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయి ఉన్నాయని వారు గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో నేదురు మల్లి జనార్దన్ రెడ్డి ఎంతోమంది నాయకులను తయారు చేశారని వారి అభిమానం లేదు మల్లి కుటుంబం పై ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందని ఆమె గుర్తు చేశారు. అలాగే నేదురు మల్లి జనార్దన్ రెడ్డిని తన శ్వాస ఉన్నంతవరకు మరిచిపోనని కట్ట సుధాకర్ రెడ్డి అన్నారు. అనంతరం ప్రస్తుతం నియోజకవర్గం లోని స్థానిక రాజకీయం గురించి చర్చించుకున్నారు. నియోజకవర్గంలో చిన్నచిన్న విభేదాలతో నాయకులలో వెలితి ఉందని వాటిని మంచి హృదయముతో సర్దుకొని పోయి జగనన్న ను 2024లో తిరిగి ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని ఆమె అన్నారు. నియోజకవర్గంలో పార్టీలోకి కొత్తగా వచ్చిన వాళ్ళకి పెద్దపీట వేసి పార్టీని నమ్ముకున్న సీనియర్స్ ను పక్కనపెట్టి నియోజకవర్గం లో సీనియర్ నాయకులు ఇబ్బంది పడే విధంగా ప్రస్తుతం జరుగుతుందని దీనిని సహించలేకపోతున్నానని కట్టా సుధాకర్ రెడ్డి ఆమెతో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి పాలన నుండి నేటి పాలన వరకు ఎన్నో ఇబ్బందులు ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొంటేనే రాజకీయమని ఆమె గుర్తు చేశారు. వైసిపి తరఫున రాజకీయంలోకి వస్తున్నట్లు అందర్నీ మమేకం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట జడ్పిటిసి కట్టా. జ్యోతి రెడ్డి. మేనకూరు సర్పంచ్ సురేష్. కట్టా. కమలాకర్ రెడ్డి. శివాలయ ఆలయ చైర్మన్ నల్లు. కస్తూరయ్య. ఓలిలి మండల వైసిపి నాయకులు సుబ్బారావు తోపాటు కేఎస్ఆర్ కన్స్ట్రక్షన్ మేనేజర్ షేక్ రఫీ. అకౌంటెంట్ నరేంద్ర. ఇంజనీర్ నవాజ్. పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.